జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
బుధవారం | 7 | మే. 2025 | పేజీలు 5

## డ్రైనేజ్ పూడికతీత పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనుల పరిశీలన

4 లో



## జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించాలని కేంద్ర మంత్రికి తుమ్మల వినతి

4 లో



సానుకూలంగా స్పందించిన నితిన్ గడ్కరి

ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి తుమ్మల

## చి'వరి' గింజ వరకూ కొనుగోలు చేస్తాం..

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

తాలు, తరుగు పేరిట కోతలు పెట్టి రైతులకు ఇబ్బందులు సృష్టించవద్దు

ప్రతి కొనుగోలు కేంద్రం లో ప్యాడీ క్లీనర్లు తప్పనిసరిగా ఉండాలి

కొనుగోలు కేంద్రాల వద్ద రవాణా వాహనాలు హమాలీల కొరత రాకుండా చర్యలు చేపట్టాలి

ఖమ్మం రూరల్ మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

3 లో



## 9న మిట్టపల్లికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాక



శేషగిరిరావు విగ్రహాన్ని ఆవిష్కరించనున్న యువ నేత..

విలేకర్లతో మాజీ ఎమ్మెల్యే సండ్ర, ఎమ్మెల్సీ తాత మధు..

4 లో



## పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా పాలన

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

గ్రామాలలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసిన మంత్రివర్యులు పొంగులేటి

5 లో



# అక్షరాస్యత పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్**

**శ్రీజ పాఠశాలలో అధికంగా ఉన్న ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు కేటాయించాలి**

**విద్యార్థుల సంఖ్య పెంచేలా పకడ్బందీగా బడి బాట కార్యక్రమం నిర్వహించాలి**

**లికలెక్టరేట్ లో అడల్ట్ ఎడ్యుకేషన్, ఎడ్యుకేషన్ పై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక అక్షరాస్యత పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్య, వయోజన విద్య లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, నిరక్షరాస్యత తొలగించే దిశగా ప్రతి ఒక్కరికి చదవడం, రాయడం రావాలని కేంద్ర ప్రభుత్వం న్యూ ఇండియా లిటీరసి ప్రోగ్రాం ను ప్రవేశపెట్టిందని అన్నారు. జిల్లాలో 50 వేలకు పైగా ఉన్న నిరక్షరాస్యులకు ఉల్లాస్ కార్యక్రమం అమలుకు లక్ష్యంగా నిర్దేశించిందని అన్నారు. మండలంలో ఉల్లాస్ కార్యక్రమంపై రివ్యూ నిర్వహించి వాలంటీర్లను గుర్తించాలని, ప్రతి వాలంటీర్ 5 నిరక్షరాస్యులకు అక్షరాస్యత నెర్పించేలా కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. మహిళా సంఘాలు, పంచాయతీ కార్యదర్శులకు మరోసారి లక్ష్యాన్ని నిర్దేశించి నిరక్షరాస్యుల గుర్తింపు ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఏ పాఠశాలలో ఎంత మంది ఉంటున్నారు, అవసరమైన సంఖ్యలో అందుబాటులో ఉన్నారా, లేదా పరిశీలించాలని, ఎక్కడా కూడా అనవసరంగా డిప్యూటేషన్ ఉండటానికి వీలు లేదని అన్నారు. మన సమాజంలో ఉపాధ్యాయ వృత్తి కంటే గొప్ప వృత్తి మరొకటి లేదని, ప్రతి ఒక్కరూ ఆ బాధ్యత దృష్టిలో ఉంచుకొని పని చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్ణిత క్యాడర్ కంటే అధికంగా స్టాఫ్ ఉన్నట్లు భవిష్యత్తులో తెలిస్తే సంబంధిత హెడ్ మాస్టర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. పాఠశాలలో అధికంగా ఉన్న డిప్యుటేషన్ లను రద్దు చేసి ఖాళీగా ఉన్న పాఠశాలలకు పంపాలని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాం బట్ట వచ్చిందని, మహిళా సంఘాల ద్వారా ఏకరూప దుస్తులు కుట్టి పాఠశాలలకు వస్తుందని, వీటి నాణ్యతను ముందుగా పరిశీలించాలని అన్నారు. విద్యార్థులకు అవసరమైన మేర పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ వచ్చినవి అడిగి తెలుసుకున్నారు. జూన్ 2 వరకు ప్రతి విద్యార్థికి ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేయాలని, ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో ఎంత మంది పిల్లలు ఉన్నారు, ఏ పాఠశాలలో చదువుతున్నారు, మన పాఠశాలలో చదివే విధంగా తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని, బడి బాట కార్యక్రమం పక్కా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయులు కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను వివరించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. బడి బాట ప్రారంభానికి ముందు ప్రభుత్వ పాఠశాలల్లో సాధించిన విజయాల గురించి విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. మే 15 నాటికి ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ అప్ డేట్ చేయాలని, ఈ ప్రక్రియను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న స్థలం ఆధారంగా కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ న్యూట్రి గార్డెన్ ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని, అవసరమైన మొక్కలను నర్సరీ నుంచి తెచ్చుకోవాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులు ఉల్లాసంగా గడిపేందుకు అవసరమైన క్రీడా సామాగ్రి పరికరాలను కొనుగోలు చేయాలని, దీనికి అవసరమైన గ్రాంట్ ను ప్రతి పాఠశాలకు అందించామని అన్నారు. త్రాగు నీటి సరఫరా సమస్యలు, అదనపు తరగతి గదుల అవసరాలు ఉన్న పాఠశాల వివరాల ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, పాఠశాలల హెడ్మాస్టర్లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్**

**మే 5 నుంచి మే 19 వరకు చెక్ బౌన్స్ కేసులకు సంబంధించి ముందస్తు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక జూన్ 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం చెక్ బౌన్స్ కేసులకు సంబంధించి ప్రత్యేక లోక్ అదాలత్ జూన్ 9 నుంచి 14 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మే 5 నుంచి 19 వరకు ముందస్తు లోక్ అదాలత్ ను జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రత్యేక లోక్ అదాలత్ లో ఇరు వర్గాల లేదా ఒక పక్షం జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిస్తే అందుకు సంబంధించిన కేసు వివరాలు పరిశీలించి , ఇరుపక్షాల వారిని పిలిపించి ఇరుపక్షాల సమక్షంలో, వారి న్యాయవాదుల సమక్షంలో మధ్యవర్తిత్వం నిర్వహించి ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనేందుకు ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఇరువురి సమక్షంలో రాజీ వివరాలను రాతపూర్వకంగా రాసి ఇరు వర్గాలకు అవార్డు రూపంలో కేసు పూర్తయినట్టుగా తక్షణమే అందిస్తామని తెలిపారు. చెక్ బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని కోరారు. జూన్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగిన సివిల్, క్రిమినల్, మోటార్ ప్రమాదాలు, బ్యాంక్ రికవరీ, వివాహ సంబంధ కేసులను పరిష్కరించుకోవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణ భద్రత ప్రమాణాలపై అవగాహన

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** విద్యుత్ భద్రత వార్షికోత్సవాలు లో భాగంగా ఈ నెల 1 నుండి 7 వరకు విద్యుత్ ప్రమాదాల నివారణ, భద్రత ప్రమాణాలపై అవగాహనా సదస్సులు చేపట్టడం జరుగుతుంది. దీనిలో భాగంగా మంగళవారం ఖమ్మం వన్ టౌన్,టూ టౌన్ సబడివిజన్ పరిధిలో విద్యుత్ సిబ్బంది తో ఎల్లందు %ఇ% రోడ్ గెస్ట్ హౌస్ లో విద్యుత్ భద్రత వరత్సవాలు కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఇ శ్రీనివాస చారీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పని చేసే సమయంలో సేఫ్టీ ప్రేకేషన్స్ తీసుకోవాలని, ఎక్కడ కూడా డబల్ ఫీడింగ్ పాయింట్స్ లేకుండా చూసుకోవాలని, ఎల్ సి ఎంప్లాయ్ యాప్ ద్వారా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం డి ఇ ఆపరేషన్ రామారావు , డి ఇ టెక్నికల్ బాబురావు ఖమ్మం వన్ టౌన్ , రెండవ టౌన్ ఏ డి ఇ లు, ఏ ఇ లు సిబ్బంది పాల్గొన్నారు.



# జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ముస్లిం మైనార్టీ నాయకులు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం రోజురోజుకు పెరుగుతున్న జనాభా ఉద్దేశించి ముస్లిం మైనార్టీలకు కబరస్తాన్, రెండో షాది ఖానా, ఖమ్మం జూనియర్ ఉర్దూ మీడియం కాలేజి కోరడం జరిగింది.గతంలో రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ను కలవడం జరిగింది ముస్లిం మైనార్టీలకు ఎల్లవేళలా తోడుంటానని మీరు అభివృద్ధి కావాలని హామీ ఇవ్వడం జరిగింది.. మంత్రివర్గం సూచన మేరకు మంగళవారం ఖమ్మం జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ని కలవడం జరిగింది. వెంటనే హామీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం సిటీ మైనార్టీ ప్రెసిడెంట్ ఎస్ కే అబ్బాస్ బేగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ మహమ్మద్, సయ్యద్ ఫరీద్, ఖాదిరి, సయ్యద్ ఉమర్ బాయ్, షేక్ జానీ, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# సాంకేతిక శిక్షణ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా సంక్షేమ అధికారి రాం గోపాల్ రెడ్డి**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక మే 18 లోగా మహిళా సాంకేతిక శిక్షణ సంస్థలో కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ కోర్సులలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అనాథలు, నిరాశ్రయులైన ఆడపిల్లలు, అక్రమ రవాణాకు గురైన బాధితులు, బాలల సదనం, మహిళ సంస్థల్లో ఆశ్రయం పొందిన బాలికలు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని, పదవ తరగతి పాసైన బాలిక అభ్యర్థులు పాలిసెట్ ప్రవేశ పరీక్ష రాయని వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తుతో పాటు జత చేసి, జిల్లా కలెక్టరేట్ లోని మహిళా, శిశు సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో మే 18 లోగా అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మే 8న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 8న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.ఆర్.ఎఫ్. కంపెనీ లో మెకానిక్ ఆపరేటర్ గా సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో పని చేయుటకు ఆసక్తి, అర్హత గల 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు, 8వ, 9వ, 10వ తరగతి నుండి 12 వ తరగతి అర్హత, ఐ.టి.ఐ. అర్హత గల వారు అర్హులనీ, ఎంపికైన వారికి వేతనం 17 వేల 500 రూపాయలు ఉంటుందని అన్నారు. మొత్తం 550 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఉన్నత స్థితికి ఎదగాలి ఎమ్మెల్యే మట్టా

### మానవ హక్కుల పరిరక్షణ ద్వితీయ వార్షికోత్సవం



**సత్తుపల్లి, మే 6 (ప్రజా జ్యోతి) :** మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను స్థానిక క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 జాతీయ విశిష్ట సేవ రత్నం పురస్కారాలు నిర్వహించటం అదృష్టమని, సేవా కార్యక్రమాలు చేస్తుంటేనే పురస్కారాలు వాటి అంతట అవే వస్తాయని, గత 25 సంవత్సరాల నుండి మా కుటుంబం సేవ చేస్తూనే ఉన్నదని, తలసేమియా వ్యాధి వలన రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసామని,ఉచిత మెడికల్ క్యాంప్,ఎందరో విద్యార్థులకు స్ఫూర్తిగా చదివించి స్థిరపడే స్థితికి తీసుకొచ్చామని, అశ్వరావుపేట,కోయిదా, వేలేరుపాడు,కుక్కునూరు, సత్తుపల్లి చుట్టుపక్కల, పరిసర ప్రాంతాల్లో ఎందరో ఉచిత వైద్యం అందించి, ఎన్నో సేవలు చేశామని తెలియజేశారు. అప్పటినుంచి చేసిన సేవలు ప్రజలు గుర్తుంచుకొని ఈ రోజున ఈ స్థితిలో ఉన్నామంటే వారికి శిరసా వహించి నమస్కరి స్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడాలి ఉన్నతమైన స్థితికి చేరుకోవాలి,మంచి పొజిషన్లో ఉండాలని ఆకాంక్షించారు. కష్టపడ్డ ప్రతి రూపాయి ఖచ్చితంగా సహాయ కార్యక్రమాలు చేశామని దాని వలన ఎంతో ఆనందం ఉన్నదని వ్యక్తం చేశారు. కచ్చితంగా సేవ చేయండి ప్రతిఫలం కనపడుతుంది,స్వార్థంతో ఉండకుండా మంచి చేస్తే అది ఎప్పటికైనా నిలబెడుతుందని దానికి ఉదాహరణ మీరు ఎంచుకున్న మీ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. అనంతరం సేవా పురస్కారాలకు అర్హులైన వారిని సత్కరించి, శాలువాలతో ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ కిరణ్,చిలుముల బాల్ రెడ్డి, నేరెళ్ల శ్రీనివాసరావు,భారీ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి హైమావతి, మానవ హక్కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సెక్షన్ సూపరిండెంట్ గా భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన యండీ. హనీఫ్ కుటుంబ సభ్యులకు రూ.14,98,610/- భద్రత ఎక్సిగ్రేసియా చెక్కు ను మంగళవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.



# ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే గంగులకు రాయచూరు మున్నూరుకాపు సంఘం ఆహ్వానం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక కర్ణాటకలోని రాయచూరుకు చెందిన మున్నూరుకాపు (బలిజ) సమాజం ప్రతి ఏటా జూన్ నెలలో ఏరువాక పున్నమి (కారా పౌర్ణమి)పండుగను ఘనంగా జరుపుతుంది. ముంగారు సాంస్కృతిక సంఘం అధ్యక్షుడు, రాయచూరు మాజీ ఎమ్మెల్యే ఏ.పాపారెడ్డి ఆధ్వర్యంలో 2000 సంవత్సరంలో ఈ కారా పౌర్ణమి పండుగ ఉత్సవాలు మొదలయ్యాయి. అదేవిధంగా ఏడాది జూన్ 10,11,12వ తేదీలలో ఈ పండుగ రజతోత్సవాలను ఘనంగా జరుపాలని రాయచూరు మున్నూరుకాపు సమాజం నిర్ణయించింది. ఇందులో భాగంగా కర్ణాటకలోని చిక్ బళ్లాపూర్ ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్, రాయచూరు మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డిల నాయకత్వంలో 30మందితో కూడిన ప్రతినిధి బృందం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో రాజ్యసభ సభ్యులు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తదితర ప్రముఖులను కలిసింది. కారా పౌర్ణమి పేరుతో తాము ప్రతి ఏటా రైతుల పండుగను ఘనంగా జరుపుతామని, ఇందులో భాగంగా వచ్చే నెల జూన్ 10,11,12వ తేదీలలో జరిపే ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరు కావలసిందిగా ప్రదీప్ ఈశ్వర్, పాపారెడ్డిలు రవిచంద్ర, కమలాకర్ తదితర ప్రముఖులను ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎద్దుల బల ప్రదర్శన,కుస్తీ పోటీలు జరుగుతాయని,ఎడ్ల బండ్ల ఊరేగింపు ఉంటుందని వారు వివరించారు.ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే గంగుల, జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీరమళ్ల ప్రకాష్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సీ.విఠల్,మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం



పురుషోత్తమ రావు, ప్రముఖులు రౌతు కనకయ్య, ఆకుల రజిత్ కుమార్,మరికల్ పోత సుధీర్ కుమార్,చందు జనార్ధన్,ఊసా రఘు, దుర్గం రవీందర్, చెరుకూరి శేషగిరిరావు,డాక్టర్ పీఎల్ఏన్ పటేల్,తేళ్ల మురళీధర్, బేతి శ్రీధర్,బాపట్ల మురళి తదితర ప్రముఖులను ఆహ్వానించారు .ప్రదీప్ ఈశ్వర్,పాపారెడ్డిల నాయకత్వాన ఎంపీ రవిచంద్ర నివాసానికి విచ్చేసిన రాయచూరు మున్నూరుకాపు సమాజం నాయకులు బీ.నర్సిరెడ్డి,జి.శేఖర్ రెడ్డి, సాయి, వినయ్ రెడ్డి,అమర్ నాథ్,జీ.ప్రతాపరెడ్డి,విజయ్ రాజు,హంపీ రెడ్డి, జీ.నరేష్, జీ.నర్సిరెడ్డి,యు.గోవిందరెడ్డి,దేవరాజ్ రెడ్డి తదితరులకు ఆత్మీయ స్వాగతం లభించింది. రాయచూరు మున్నూరుకాపు సమాజం నాయకులను తెలంగాణ మున్నూరుకాపు సంఘం ప్రముఖులు శాలువాలతో సత్కరించారు, వారి గౌరవార్థం ఎంపీ రవిచంద్ర ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.

# చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### తాలు, తరుగు పేరిట కోతలు పెట్టి రైతులకు ఇబ్బందులు సృష్టించవద్దు

### ప్రతి కొనుగోలు కేంద్రం లో ప్యాడీ క్లీనర్లు తప్పనిసరిగా ఉండాలి

### కొనుగోలు కేంద్రాల వద్ద రవాణా వాహనాలు హమాలీల కొరత రాకుండా చర్యలు చేపట్టాలి

### ఖమ్మం రూరల్ మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక రైతులు ఆందోళన చెందవద్దని, పండించిన నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వ మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ళ గ్రామంలో ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడి, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సెంటర్ లో ధాన్యం శుభ్రపరిచే యంత్రంతో పాటు, మరికొందరు రైతులు ట్రాక్టర్ కు అమర్చిన ఫ్యాన్స్ ద్వారా వడ్లను శుభ్రపర్చిచే విధానం కలెక్టర్ పరిశీలించారు. రైతులు స్వచ్ఛందంగా ఇంత నాణ్యమైన వడ్లలను తీసుకువచ్చారని, తాలు, తరుగు పేరుతో ఏలాంటి కోత విధించకూడదని సెంటర్ నిర్వాకులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెరిగిందని, నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ధాన్యం నాణ్యత ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎఫ్.ఏ.క్యూ. ప్రమాణాలు రాగానే కొనుగోలు చేస్తామని అన్నారు. గత వాన కాలం ఎటువంటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామని, అదేవిధంగా యాసంగి పంట కొనుగోలుకు పట్టిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద వాహనాల కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, అవసరమైన హమాలీలను అదనంగా రప్పించామని, అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు



ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాలు, ధాన్యం నష్టం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటి కప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులకు అవరోధాలు లేకుండా, సాఫీగా కొనుగోలు ప్రక్రియ కొనసాగేందుకు, నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్‌గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని, నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని సూచించారు. రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డేటా ఎంట్రీ చేయాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించాలని కేంద్ర రవాణా శాఖ మంత్రి కి తుమ్మల వినతి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం బేగంపేట విమానాశ్రయంలో మంత్రి తుమ్మల కేంద్రమంత్రి గడ్కరి తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధి, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జాతీయ రహదారుల అభివృద్ధితో ప్రగతికి బాటలు పడుతాయన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు జాతీయ రహదారులను అభివృద్ధి చేసేందుకు సహకరించాలని తెలంగాణ ప్రభుత్వ పక్షాన మంత్రి తుమ్మల కోరారు. జాతీయ రహదారుల అభివృద్ధితో రాష్ట్రాల మధ్య సంబంధాలు పెరగడంతో పాటు ప్రధానంగా వాణిజ్య, పర్యాటక రంగాలు విశేషంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ జాతీయ రహదారుల నిర్మాణంతో రాష్ట్రాల మధ్య దూరా భారం తగ్గుతుందని, అలాగే రెండు తెలుగు రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా పరుగులు తీస్తుందని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ని జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించాలని కేంద్ర మంత్రి కి వివరించారు. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే కి రెండు వైపులా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయడం వల్ల పరిసర నియోజకవర్గ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని కేంద్రమంత్రికి వివరించారు. ప్రజల సౌకర్యార్థం సర్వీసు రోడ్లు ఏర్పాటు చేయించాలని కోరారు. జగ్గయ్యపేట నుంచి కొత్తగూడెం వయా వైరా మీదుగా 100 కిలోమీటర్ల జాతీయ రహదారికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే పనులు ప్రారంభం కావడానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ రహదారి నిర్మాణం వల్ల రెండు రాష్ట్రాల మధ్య దూర భారం తగ్గుతుందని, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన శ్రీ సీతారామ చంద్రస్వామి కొలువై ఉన్న భద్రాచలానికి ఇరు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు దూర భారం తగ్గించిన వారం అవుతామని పేర్కొన్నారు. అదేవిధంగా కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు అవుతున్నందున ప్రయాణికులకు కూడా మెరుగైన సౌకర్యం అందుతుందన్నారు. ప్రపంచంలో రెండవ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటు అవుతుందని ఇక్కడికి వచ్చి చదువుకునే విద్యార్థులకు కూడా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా సింగరేణి గనులకు కొలువై ఉన్న కొత్తగూడెంకు జగ్గయ్యపేట నుంచి జాతీయ రహదారి నిర్మాణం వల్ల ఇరు రాష్ట్రాల మధ్య వాణిజ్య, పర్యాటక రంగాల అభివృద్ధికి దోహద పడుతుందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి రాష్ట్ర మంత్రి తుమ్మల వివరించారు. ఖమ్మం కొరివి రోడ్డు నుంచి అమరావతి నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే కి ఏడు కిలోమీటర్ల లింకు రోడ్డు ను అనుసంధానం చేయాలని కోరారు. ఈ లింకు రోడ్డు వల్ల ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఖమ్మం చుట్టూ ఉన్న నియోజకవర్గాల ప్రజలు ఖమ్మం నగరానికి సులువుగా దూర భారం తగ్గించుకొని చేరుకోవడానికి వీలుంటుందని చెప్పారు. మంత్రి తుమ్మల అడిగిన జాతీయ రహదారుల పనులకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.

# 14 మంది అసిస్టెంట్ ఇంజినీర్‌లకు మండలాల కేటాయింపు పూర్తి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### హౌజింగ్ శాఖ పరిధిలో నూతనంగా విధుల్లో చేరిన 14 మంది ఏఈ లు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక హౌజింగ్ శాఖ బలోపేతం చేస్తూ ఔట్ సోర్సింగ్ పద్ధతిన ఖమ్మం జిల్లాకు ప్రభుత్వం కేటాయించిన 14 మంది అసిస్టెంట్ ఇంజినీర్‌లకు మండలాల కేటాయింపు చేస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని మరింత సమర్ధవంతంగా అమలు చేసేందుకు తెలంగాణ స్టేట్ హౌజింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, ఖమ్మం విభాగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అసిస్టెంట్ ఇంజనీర్లను కేటాయించిందని కలెక్టర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నూతన ఏఇ లు కలెక్టర్ ని కలిశారు. ఈ సందర్భంగా కేటాయించిన విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. కామేపల్లి మండలానికి డి. నగేష్, నేలకొండపల్లి మండలానికి వి. లింగా, రఘునాధపాలెం మండలానికి జి. పుష్ప, చింతకాని మండలానికి టి. సుప్రియ, తల్లాడ మండలానికి షేక్ అస్మా, ఏన్కూరు మండలానికి బి. స్నేహ, కల్లూరు మండలానికి ఎన్. సాయి పవన్, వేంసూరు మండలానికి ఎం. శ్రీనివాస్, ముదిగొండ మండలానికి బి. సతీష్, ఎర్రుపాలెం మండలానికి పి. గోపి, సత్తుపల్లి మండలానికి వి. పవన్ కళ్యాణ్, పెనుబల్లి మండలానికి వై. కమల్ ప్రసాద్, కూసుమంచి మండలానికి ఏ. రవి, తిరుమలాయపాలెం మండలానికి కే. మిథున్ కుమార్ అసిస్టెంట్ ఇంజనీర్లను కలెక్టర్ కేటాయించారు. అసిస్టెంట్ ఇంజనీర్లు సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు వెంటనే రిపోర్ట్ చేయాలని, అసిస్టెంట్ ఇంజనీర్లకు ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతలు అప్పగించాలని, వారి పనితీరు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా హౌజింగ్ ఇఇ భూక్యా శ్రీనివాస్, డిఇ లు, తదితరులు ఉన్నారు.

# 9న మిట్టపల్లికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాక..

**తల్లాడ, మే 6 (ప్రజా జ్యోతి న్యూస్):** ఈనెల 9వ తేదీన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మిట్టపల్లికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రానున్నారని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు తెలిపారు. మంగళవారం మిట్టపల్లిలో జరిగిన విలేకరావుసమావేశంలో వారు మాట్లాడుతూ ఖమ్మం డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని వెల్లడించారు. ఆయనతోపాటు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, జిల్లా పార్టీ ఇంచార్జీలు, మాజీ ఎమ్మెల్యేలు బహిరంగ సభకు హాజరు కానున్నారన్నారు. ఉదయం 10:30 గంటలకు విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. తెదేపా వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో ఎంపీపీగా తొలిసారి రాయల బాధ్యతలు చేపట్టారని గుర్తు చేశారు. పదవి చేపట్టి రాష్ట్రస్థాయిలోనే మంచి పేరు ప్రఖ్యాతలు గడిచారన్నారు. ఆ పదవితో పాటు డీసీఎంఎస్ చైర్మన్ గా పనిచేసి రైతుల సమస్యలు పరిష్కరించారని వెల్లడించారు. పదవులకే వన్నెతెచ్చిన వ్యక్తి రాయల అన్నారు.

**రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. తాత మధు**

రాష్ట్రంలో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్సీ తాత మధు అన్నారు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం టిఆర్ఎస్ అన్నారు. కాంగ్రెస్ ఒకటన్నర సంవత్సరంలోనే ప్రజల ఆగ్రహానికి గురవుతున్నారని తెలిపారు. దీనికి నిదర్శనం ఇటీవల నిర్వహించిన కేసీఆర్ సభకు అనుకున్న దానికంటే లక్షల్లో ప్రజలు వచ్చారని తెలిపారు. రాయల విగ్రహ ఆవిష్కరణకు రానున్న కేటీఆర్ కు పాలేరు నియోజకవర్గంలో ఘనస్వాగతం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండపల్లి కోటేశ్వరరావు, నాయకులు తాళ్లూరు జీవన్ కుమార్, రాయల తనయుడు రాయల రఘు పాల్గొన్నారు.



## డ్రైనేజ్ పూడికతీత పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనుల పరిశీలన



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో రానున్న వర్షాకాలం దృష్ట్యా చేపట్టిన స్టాంవాటర్ డ్రైనేజ్ పూడికతీత పనులు, అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనుల పురోగతిని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య నేడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో నగర ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకు, వరదనీరు పోవడానికి అవసరమైన చర్యలలో భాగంగా స్టాంవాటర్ డ్రైనేజ్ పూడికతీత పనులను చేపట్టినట్లు అన్నారు. ఈ పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. అలాగే, నగర అభివృద్ధిలో ముఖ్యమైన భాగంగా కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయన్న అంశాన్ని కూడా కమిషనర్ సమీక్షించారు. పనుల నాణ్యతను పర్యవేక్షిస్తూ, నిర్ణీత సమయంలోపే పూర్తి చేయాల్సిన అవసరాన్ని ఆయన అధికారులు గుర్తుచేశారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, సురక్షితంగా, వర్షాకాలంలో ఖమ్మం వాసులకు అసౌకర్యం కలగకుండా ఉండాలని అన్నారు.

## అంగనవాడి కేంద్రాన్ని సందర్శించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక అగస్త్య నగరంలోని 41వ డివిజన్ పరిధిలో ఉన్న అంగనవాడి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని వసతులు, పిల్లల హాజరు, పోషకాహారం, విద్యా మరియు ఆరోగ్య పరికరాల పరిస్థితులను సమీక్షించారు. కమిషనర్ అంగనవాడి టీచర్‌తో మాట్లాడారు. కేంద్రానికి ఇంకా ఏవైనా అవసరాలు ఉన్నాయా? వసతుల కావాలా? అనేది అడిగి తెలుసుకున్నారు. టీచర్ పేర్కొన్న అవసరాలను పరిశీలించిన కమిషనర్, రెండు రోజుల లోపులో అవసరమైన వస్తువులను అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ప్రజా సమస్యల పై క్షేత్ర స్థాయిలో ఉద్యమించాలి

**నేలకొండపల్లి, మే 6 (ప్రజా జ్యోతి) :** ప్రజా సమస్యల పై క్షేత్ర స్థాయిలో ఉద్యమించాలని టీడీపీ బీసీ సెల్ 'రాష్ట్ర ఉపాధ్యాక్షుడు నూక హనుమంతరావు పిలుపునిచ్చారు. మండలం లోని బైరవునిపల్లి లో మంగళవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు, ఎగుమతులలో జాప్యం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కు రైతుల పట్ల చిత్తశుద్ధి వెంటనే ధాన్యం ను శర వేగంగా కాంటాలు వేయించి, ఎగుమతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ కమిటి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా లక్ష్మయ్య. కార్యదర్శి గా మల్లయ్య. ఉపాధ్యాక్షుడు గా నాగభూషణం.. పి. నాగేశ్వరరావు, పి.శ్రీను, వీరయ్య, యం. నాగేశ్వరరావు, పుల్లయ్య, గోవిందరావు, లక్ష్మీనారాయణ, నాగరాజు, బద్రి, వీరబాబు, వెంకటేశ్వర్లు, గంగయ్య తదితరులను ఎన్నుకున్నారు.

# గ్రానైట్ లీజ్‌ను రద్దు చేయాలి

## చెరువుమాధారంలో బాధితులు రిలే నిరహార దీక్షలు



**నేలకొండపల్లి, మే 6 ప్రజా జ్యోతి :** మండలం లోని చెరువుమాధారం లో దళితులకు చెందిన భూములను గ్రానైట్ కు లీజ్ కు ఇవ్వటాన్ని నిరసిస్తూ మంగళవారం క్వారీ వద్ద రిలే నిరహార దీక్షలను ప్రారంభించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామంలో దళితులకు చెందిన భూములను లబ్దిదారులకు తెలియకుండా గ్రానైట్ కు లీజ్ కు ఇచ్చారని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుడు నందిగామ విద్యాసాగర్ మాట్లాడుతూ... దళితుల భూములను సమాచారం లేకుండా..ఎలాంటి నోటీసులు లేకుండా గ్రానైట్ కు ఇవ్వటం పట్ల తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. తమకు చెందిన భూములకు కనీసం పట్టాలు ఇవ్వకుండా కొంత మంది అడ్డుకుంటున్నారని అన్నారు. మొత్తం 15.36 ఎకరాలు భూమి ఉండగా... అందులో 1994 లో 5 ఎకరాలను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న దళితుల భూమి ని రెవిన్యూ అధికారులు ఎన్వోసీ ఇవ్వటం పై మండిపడ్డారు. తమ కు న్యాయం జరిగే వరకు రిలే నిరహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బాధితులు వెంకటరత్నం, నాగేశ్వరరావు, అబ్రహం, జయమ్మ, ఉప్పలి, రవి తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి పనుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలి

## బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్



**నేలకొండపల్లి, మే 6 (ప్రజా జ్యోతి) :** ఉపాధి హామీ పథకం పనుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని నేలకొండపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. మండలం లోని కొత్తకొత్తూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం బీజేపీ మండల కమిటి పరిశీలించింది. కూలీలతో మాట్లాడారు...పని కి దగ్గ వేతనం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... కూలీలకు పని వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రూ.307 అందిస్తున్నప్పటికీ ఇక్కడి అధికారుల నిర్లక్ష్యం వలన కనీసం రూ.100 కూడ కూలీ పడటం లేదని కూలీలు వాపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని అడిగిన ప్రతీ ఒక్కరికి పని కల్పించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం చట్టం ను ఖచ్చితంగా అమలు చేయాలని కోరారు. ఎండ తీవ్రత ఉన్నందున్న పని వేళలలో మార్పులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లెబోయిన గోవిందరావు. కళ్యాణం నాగేశ్వరరావు, బాజా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్బైడ్ రహిత మామిడి పండ్లను కొనుగోలు చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## రోటరీ నగర్‌లోని సహజ సిద్ధమైన మామిడి పండ్ల మార్కెట్‌ను ప్రజలు వినియోగించుకోవాలి

## రోటరీనగర్ మామిడి పండ్ల మార్కెట్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక వేసవికాలం వచ్చిందంటే పండ్లలో పలువురు మామిడికాయల వైపు చూస్తారు. రోటరీ నగర్ లోని కార్బోరహిత మామిడిపండ్ల మార్కెట్‌ను వినియోగదారులు, రైతులు ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, రోటరీనగర్ లో ఏర్పాటు చేసిన కార్బైడ్ రహిత మామిడి పండ్ల మార్కెట్ ను సందర్శించారు. స్టాల్‌లో ఉంచిన పలు రకాల జాతుల మామిడి పండ్లను పరిశీలించారు. స్టాల్ నిర్వాహకులు రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. బయట మార్కెట్ లో పక్వానికి రాకముందే కార్బైట్ వేసి మగ్గబెట్టి, రసాయనాలలో కాయలు పండించి విక్రయిస్తున్నారని, ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని ఇక్కడ కార్బైడ్ రహిత పండ్లు అమ్ముకునే మార్కెట్ సౌకర్యం కల్పించినందుకు రైతులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ సహజ సిద్ధంగా మాగిన మామిడి పండ్లు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని, ప్రస్తుత కాలంలో రసాయనాలు, మందులు, కార్బైడ్ వాడకంతో అనేక రకాల వ్యాధులు అల్సర్, క్యాన్సర్ కాలేయ, మూత్రపిండ వ్యాధులు గురైవుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్య రక్షణ కోసం మామిడి పండ్లను సహజ పద్ధతిలో మాగించిన పండ్లను విక్రయించాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. మామిడి రైతు బజార్ లో రైతులు అందరికీ ఆరోగ్యాన్ని ఇచ్చే కార్బైడ్ రహిత మామిడి పండ్లను విక్రయించడానికి బంగినపల్లి, హిమాయత్, చిన్న రసాలు, పంచదార రసాలు, ముంత మామిడి రకాలు, పచ్చడి కాయలు కూడా అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. ఖమ్మం నగరం రోటరీ నగర్ లోని వీధి వ్యాపారుల ప్రాంగణంలో 30 పైగా స్టాళ్లతో మామిడి పండ్ల మార్కెట్ ను నూతనంగా ఏర్పాటు చేశామని, స్టాల్ లలో రైతులు పండ్ల అమ్మకం చేపట్టారని, రైతులు ఎక్కువ సంఖ్యలో విచ్చేసి మొత్తం స్టాల్ లు నిండుగా పండ్ల వ్యాపారం జరిగేలా చూస్తున్నామని తెలిపారు. ఖమ్మం పరిసర మండలాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి మామిడి రైతులు ఇక్కడికి విచ్చేసి పండ్లు విక్రయించుకుంటారని కలెక్టర్ తెలిపారు. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ అందుబాటులోకి వచ్చిందని, దళారులు లేకపోవడంతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, వినియోగదారులకు సహజ సిద్ధంగా పండించిన కార్బైడ్ రహిత మామిడి పండ్లు అందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. మామిడి పండ్ల మార్కెట్ మాత్రమే కాకుండా మామిడి సీజన్ ముగిసిన తర్వాత వివిధ సీజన్లలో వచ్చే ప్రత్యేకమైన పండ్లు జామ, సీతాఫలం, బొప్పాయి వంటివి రైతులు నేరుగా వచ్చి ఇక్కడ విక్రయించేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్, హార్టికల్చర్ అధికారిణి అనితశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా పాలన

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## గ్రామాలలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

## ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసిన మంత్రివర్యులు పొంగులేటి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామం ఎస్సీ కాలనీలో 52 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలు, 6 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న పాలేరు గ్రామం సూర్యాపేట - అశ్వరావుపేట రోడ్డు సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, ఒక కోటి 50 లక్షలతో నిర్మించనున్న మారెమ్మ టెంపుల్ - కేంద్రీయ విద్యాలయ రోడ్డు కరుణగిరి జంక్షన్ అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేసి, గోల్లపాడు గ్రామంలో 16 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సిసి రోడ్ల నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రాధాన్యత భావిస్తూ పాలన సాగిస్తుందని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు,





పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, ఉగాది నుండి సరఫరా చేస్తున్న సన్న బియ్యం సరఫరా, మొదటి విడత రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామాలలో సిసి రోడ్లు వేస్తున్నామని అన్నారు. తరతరాల నుండి మనకు ఉన్న ఆస్తుల పట్ల గత ప్రభుత్వం ధరణి పేరుతో అభద్రత కల్పించిందని, రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించి భూ భద్రత కల్పించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వం మన మీద అప్పుల భారం పెట్టినప్పటికీ ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. గోల్లపాడు గ్రామంలో రోడ్డు విస్తరణ పనులకు ఒప్పుకొని స్థలాలు కేటాయించిన ప్రజలకు మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం తరపున ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడివో కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి, ఇతరులకు తోడ్పాటు అందించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు విద్యార్థులు క్రమ పద్ధతిన కృషి చేయాలి

### ప్రభుత్వ విద్యారంగంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక విద్యార్థులు ఆధునిక టెక్నాలజీని అవగాహన చేసుకుని కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లాలోని వెనుకబడిన తరగతుల బాలుర, బాలికల కళాశాలల వసతి గృహములలో 2024-25 సంవత్సరములో ఇంటర్మీడియెట్ చదువుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అభినందించారు. ఇంటర్ లో సి.హెచ్. త్రివిక్రమ్ 958/1000, కె. రేష్మ 957/1000 మార్కులు సాధించినందుకు, మెమెంటో తో పాటు ఒక్కొక్కరికీ పది వేల రూపాయిల చొప్పున ప్రోత్సాహకం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ గొప్ప స్థాయికి చేరుకోవాలని అన్నారు. చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను



నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని, ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని సూచించారు. మనం ఎదిగే క్రమంలో అనేక మంది నిరుత్సాహపరుస్తారని, దొరికిన దానితో సంతృప్తి చెందమని సలహాలు అందిస్తారని, మనం నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో పనిచేస్తూ వెళ్లాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కె. రవిబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, సకాలంలో పూర్తి చేయాలి

### మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

### నగరంలోని 46వ డివిజన్‌లో సిసి డ్రైన్స్, కల్వర్ట్ పనులకు శంకుస్థాపన చేసిన తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం నగరంలోని 46వ డివిజన్, జూబ్లీపురాలో 33.95 లక్షల మునిసిపల్ సాధారణ నిధులతో నిర్మించనున్న సిసి డ్రైన్స్, కల్వర్ట్ నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత అధికారులతో పాటు ప్రజలపై ఉందన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు ప్రజాప్రతినిధులు నిరంతరం పరిశీలన చేయాలని, లోటుపాట్లు ఉంటే, కమిషనర్ దృష్టికి తేవాలని అన్నారు. నగరాన్ని సుందర, స్వచ్ఛ



నగరంగా తీర్చిదిద్దుటకు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సభకు వేలాదిగా తరలి రండి..

### బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో సండ్ర, తాతా మధు, కొండబాల

**తల్లాడ, మే 6 ( ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో ఈ నెల 9న జరిగే కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం మిట్టపల్లిలో బీఆర్ఎస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ సన్నాహక సమావేశం బిఆర్ఎస్ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కేటీఆర్ సభను





విజయవంతం చేయాలని, పార్టీ కార్యకర్తలకు మార్గ నిర్దేశకాలు చేశారు. తదుపరి ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్ తో కలిసి హెలిపాడ్ స్థలమును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్, కల్లూరు మండల మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, తల్లాడ మండల పార్టీ కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, పెనుబల్లి మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, వైరా మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, నూతనకల్ మాజీ సర్పంచ్లు తూము శ్రీనివాసరావు శెట్టిపల్లి లక్ష్మణరావు నాయకులు లక్కినేని రవి, భాస్కర్ రావు, దిరిశాల దాసు రావు, కేతినేని చలపతి రావు, మువ్వా మురళీధర రావు తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గాలి వానకి విరిగిన చెట్లను తొలగించిన మునిసిపల్ సిబ్బంది



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఖమ్మం నగరంలో గాలివాన కారణంగా పలు ప్రాంతాలలో చెట్లు, చెట్ల కొమ్మలు విరిగిపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటానికి ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని డి ఆర్ యఫ్ సిబ్బంది తక్షణమే స్పందించి, విరిగిన చెట్లు మరియు కొమ్మలను తొలగించే చర్యలు చేపట్టారు. ప్రజల సురక్షతకు ప్రాధాన్యతనిస్తూ, నగరంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, రహదారులపై దారి మళ్లింపులు లేకుండా తక్షణమే శుభ్రపరిచే ప్రక్రియ కొనసాగుతోంది.

## గేటు కారేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**కారేపల్లి, మే 6, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినట్లు మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్ తెలిపారు. ఆయన మాట్లా డుతూ గ్రామస్థాయిలలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు వేయాలని పార్టీ ఆదేశించింది. అందులో భాగంగా మంగళవారం గేటు కారేపల్లి లో గ్రామ కమిటీని వేయడం జరిగింది. ఈ గ్రామ కమిటీ ని గ్రామములోని పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఏ క గ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా సాయిని తిరుపతయ్య, ఉపాధ్యక్షులుగా కంటగాని శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా జక్కుల కుమార్, కార్యదర్శిగా భానోతు నాగార్జున్, కోశాధికారిగా కనకపుడి సంపత్, కమిటీ సభ్యులుగా షేక్ అలీమా, ఈసం ఎల్లయ్య, నూకల చంద్రకళను ఎన్నుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి వెంకటేశ్వర్లు, గుడిపూడి నరసయ్య, సాయిని నరసింహారావు, కంట గాని కమలాకర్, మద్రి సాయి, ఎడారి లక్ష్మీనారాయణ, పరస పణి కుమార్, పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### డయాలసిసు బాధితునికి ఆర్థిక సాయం చేసిన షేక్ గౌసుద్దీన్



**కారేపల్లి, మే 6, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రమైన సింగరేణి గ్రామపంచాయతీ అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన చిలుముల రాములు గత కొంతకాలం నుండి డయాలసిస్ వ్యాధితో బాధపడు తున్నాడు. ఇతను కూలి పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్న పేదవాడు. ఇతనికి నలుగురు ఆడపిల్లలు కలరు, వైద్య నిమిత్తం ఆర్థిక స్తోమత లేదనే విషయం తెలుసుకున్న సింగరేణి గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా నేను తోడున్నానంటూ అందరి మన్న నలు పొందుతున్న టిఆర్ఎస్ జిల్లా మైనార్టీ సెల్ నాయకుడు షేక్ గౌస్ ఉద్దీన్ మంగళవారం ఆయన కు వైద్యం ఖర్చు లకు 5000 వేలరూపాయలు అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన బాధితుడుని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు ఉన్నాడు ,ఆయన త్వరగా కోలుకోవాలని దేవుని కృప ఆయన కుటుంబానికి తోడుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డొంకెన రవీందర్ గౌడ్, మాజీ వార్డు నెంబర్ ఎండి ఖలియుల్ల ఖాన్, తాళ్లూరి కోటి, భూక్య చందు నాయక్, ఎల్లబ్బాయి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మంత్రి వరాల జల్లు

జూన్ 1 నుంచి మృతుల కుటుంబాలకు అర్థిక సాయం

నవదంపతులకు పొంగులేటి వారి నూతన వస్త్రాలు

స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

ప్రకటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హర్షం వ్యక్తం చేసిన నేతలు





**కూసుమంచి, మే 6 (ప్రజా జ్యోతి) :** తనని ఆదరించి అత్యధిక భారీ మెజారిటీ తో గెలపించి మంత్రిని చేసిన పాలేరు ప్రజల ఋణం తీర్చుకోవటానికి రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గ ప్రజలకు వారాలు జల్లు కురిపించారు. ప్రజలందరికి అర్థిక చేయూతను అందించేందుకు మంత్రి మరో ముందడుగు వేశారు. పార్టీ నాయకుల కోరిక మేరకు పాలేరు నియోజకవర్గంలో ప్రజలందరికి అర్థిక సాయం అందజేయనున్నారు. జూన్ 1 నుంచి నియోజకవర్గంలో మృతి చెందే ప్రతి కుటుంబానికి అండగా పొంగులేటి ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆయన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ప్రకటించారు. జూన్ 1 నుంచి చనిపోయే ప్రతి ఒక్క కుటుంబానికి పార్టీలకు అతీతంగా రూ.10వేల చొప్పున అర్థిక సహాయం అందించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. పేద ప్రజలు చనిపోతే వారి దహన సంస్కారాలకు కనీసం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన పొంగులేటి ఇకపై మృతుల కుటుంబాలకు భరోసా కల్పించాలని భావించారు. అలాగే పాలేరు నియోజకవర్గంలో ఎవరు వివాహం చేసుకున్న ఆ నవదంపతులకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబ నుంచి నూతన వస్త్రాలను అందిస్తామని మంత్రి ప్రకటించారు. పార్టీలకు అతీతంగా నవదంపతులకు నూతన వస్త్రాలను అందిస్తామని తెలిపారు.

**హర్షం వ్యక్తం చేస్తున్న పార్టీ శ్రేణులు...**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వ్యక్తి మరణించి పుట్టెడు దుఃఖం లో ఉండే కుటుంబానికి పొంగులేటి అండ' గా ఉంటాను అని ముందుకు రావటం నిజం గా పేద ప్రజలు అదృష్టం అని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండండి.. మంత్రి**

జూన్ నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని ఈ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్వం సిద్ధంగా ఉండాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. గ్రామాలలో వర్గ పోరు లేకుండా అందరూ ఐక్యంగా ఉండి స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పనిచేయాలని, ఎవరు తప్పు చేసినా నాకు తెలుస్తుందని, తెలిసి తప్పు చేస్తే ఏ ఒక్కరిని వదిలేది లేదని స్పష్టం చేశారు. వర్గాలు ఉంటే, సమస్య ఉంటే నాలుగు గోడల మధ్య తెలుసుకోవాలని ఏ నాయకుడు కూడా రోడ్డెక్కి గొడవపడితే సహించేది లేదన్నారు. సమస్య జటిలంగా ఉన్నప్పుడు నా దృష్టికి తీసుకురావాలని మంత్రి పార్టీ శ్రేణులకు సూచించారు.

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి.**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలల అయ్యిందని, ఈ కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి, ప్రజలకు అందిస్తుందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువైయ్యే విధంగా పార్టీ శ్రేణులు చొరవ తీసుకోవాలని, ప్రభుత్వ పథకాల గురించి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రభుత్వ పథకాలను అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, నాయకులు కార్యకర్తలు కూడా ప్రజలకు భరోసా ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలను అందుతున్నప్పటికీ ప్రచారంలో వెనకంజలో ఉన్నామని, సోషల్ మీడియా చాలా వీక్ ఉందని, నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలను గురించి తెలియజేయాలని సూచించారు.

# పశు వైద్యశాలలో వైద్యం కరువు

## పశువైద్యశాలలో సరైన వైద్యం అందించడం లేదని మూగజీవుల యజమానుల ఆరోపణ

**తిరుమలాయపాలెం, మే 6, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో సరైన వైద్యం అందడం లేదని తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని రైతు కల్వకుంట్ల సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. సత్యనారాయణ మాట్లాడుతూ పశు ఆరోగ్య సమస్యల విషయమై పశువైద్యశాలకు వెళ్తే సరైన స్పందన లేదని, మందులను బయట మెడికల్ షాపుల్లో తెచ్చుకోమని రాసి పంపుతున్నారని, వైద్యశాలలో మందుల కొరత ఉందా, లేక ఇంకేమైనా జరుగుతుందా అని అర్థం కాని పరిస్థితుల్లో మూగజీవాల పెంపక దారుల దుస్థితి. మూగజీవాల ఆవేదన చూస్తూ ఎంతో ఆవేదన చెందుతున్నామని, సరైన వైద్యం అందక మూగజీవాలు మృత్యు వాత పడుతున్నాయని, మరి కొంతమంది ప్రభుత్వ పశువైద్యశాలపై నమ్మకం లేక ప్రైవేటుగా వైద్యం చేపిస్తూ ఆర్థికంగా చితికి పోతున్నారని, పేదవారి పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు స్పందించి మెరుగైన వైద్య సేవలు అందించె విధంగా చర్యలు తీసుకోవాలని, మూగజీవాలను రక్షించాలని తమ ఆవేదన వ్యక్తం చేశారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రంలో తీవ్ర జాప్యం

## రైతులకు అందని వడ్ల బోనస్

## రైతుల గోడు పట్టించుకోని ముగ్గురు మంత్రులు

## వెంటనే వడ్లను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి సిపిఎం పార్టీ పాలేరు డివిజన్ ఇంచార్జ్ బుగ్గవీటి సరళ



హైదర్ సాయిపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జ్ బుగ్గవీటి స

**తిరుమలాయపాలెం, మే 6, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను మంగళవారం సిపిఎం పార్టీ పాలేరు డివిజన్ ఇంచార్జ్ బుగ్గవీటి సరళ సందర్శించారు. ఈ సందర్భంగా హైదర్ సాయి పేట కొనుగోలు కేంద్రం వద్ద సరళ మాట్లాడుతూ మండలంలోని రైతుల పరిస్థితి ఎంతో దీనంగా ఉందని, రైతులు కష్టానికి నష్టానికి ఓర్చి మూడు నెలలు కష్టించి పండించిన పంట గిట్టుబాటు ధర దేవుడు ఎరుగు ముగ్గురు మంత్రులున్న జిల్లా కానీ వడ్లుకొనే దిక్కేలేదని, కొన్న వడ్లకు బోనస్ కూడా వేయడం లేదని వెంటనే ప్రభుత్వం అధికారులు స్పందించి రైతులకు వెంటనే వడ్ల బోనస్ అందజేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న జాప్యాన్ని అరికట్టి వెంటనే కొనుగోలు చేసి రైతులకు న్యాయం జరిగించాలని, అకాల వర్షాలకు తడిసిన వడ్లను కూడా అదే ధరకు వడ్లను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కేబసీరుద్దీన్, పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, దాసరి మహేందర్, మట్టా సుధాకర్, పుసులూరి వీరభద్రం, గడుదల వెంకన్న, మందడి ఆనందరావు, భూక్య వెంకన్న, మట్ట కృష్ణారావు, మోహన్ రావు, నాగయ్య, సింథోజు శ్రవణ్, సంతోష్, అనిల్, కరీం, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ చింతాజ్ వెంకటాచారి ఆశయాలను సాధిద్దాం

## స్మారక స్తూపాన్ని ఆవిష్కరించిన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గ వీటి సరళ

**తిరుమలాయపాలెం, మే 6, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం హైదర్ సాయిపేట గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు చింతూరు వెంకటాచారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం నిర్మించిన స్మారక స్తూపాన్ని బుగ్గ వీటి సరళ మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం సభ జరిగింది ఈ సభకు దాసరి మహేంద్ర అధ్యక్షత వహించారు. సభను ఉద్దేశించి బుగ్గ వీటి సరళ మాట్లాడుతూ తన జీవితం మొత్తం ఎర్ర జెండా కోసం పనిచేసిన మహా వ్యక్తిని పుట్టిన దగ్గరనుంచి చనిపోయేంతవరకు ఎర్రజెండా బాటలో పయనించాడని ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలందరూ కంకణ బద్దులు కావాలని ఈ ప్రాంత పార్టీ విస్తరణ కోసం కృషి చేసిన నాయకుడని ఆయనను కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే బసీరుద్దీన్, పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, దాసరి మహేందర్, మట్టా సుధాకర్, పుసులూరి వీరభద్రం, గడుదల వెంకన్న, మందడి ఆనందరావు, భూక్య వెంకన్న, మట్ట కృష్ణారావు, మోహన్ రావు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

